క్లుప్తంగా

సీఎంపై రాళ్ల దాడి అమానుషం



దొరబాబు

తిరుపతి లీగల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విజయవాడలో శనివారం ప్రతిపక్ష పార్టీలు పథకం ప్రకారం రాళ్లతో దాడి చేయించడం అమానుషమని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా లీగల్ సెల్ తిరుపతి జిల్లా అధ్యక్షుడు మునిబాల సుబ్రమణ్యం (దొరబాబు) తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై సంబంధిత పోలీసులు వెంటనే కేసు నమోదుచేయాలన్నారు. దర్యాప్తు చేసి దోషులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. జగనన్నకు లభిస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఇది ప్రతిపక్షాలు చేయించిన కుట్ర అని దొరబాబు దుయ్యబట్టారు. కొద్దిరోజులుగా తెలుగుదేశం అధినేత చంద్రబాబు ముఖ్యమంత్రిపై వ్యక్తిగత విమర్శలు చేస్తూ జగన్ కథ చూస్తానని బెదిరిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని ఆయన విమర్శించారు.

రైల్వే స్టేషన్‌లో తాగునీటి కోసం ప్రత్యేక చర్యలు

తిరుపతి (అలిపిరి): తిరుపతి రైల్వే స్టేషన్‌లో వేసవి తీవ్రత దృష్ట్యా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో తాగునీటి సౌకర్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే నెట్‌వర్క్‌లోని అన్ని స్టేషన్లలో ప్రయాణికులకు తాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి జోనల్, డివిజనల్ స్థాయిలలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 170 స్టేషన్లలో 468 వాటర్ కూలర్లను ఏర్పాటు చేశామని తెలిపారు.

సిపాయి గోవిందరెడ్డి విగ్రహావిష్కరణ



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఏసీబీ కోర్టు జడ్జి సత్యవాణి, డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం

తిరుపతి కల్చరల్: రష్ హాస్పిటల్లో శనివారం డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తండ్రి రష్ హాస్పిటల్ ఫౌండర్ సిపాయి గోవిందరెడ్డి విగ్రహాన్ని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి సత్యవాణి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిపాయి కీర్తి సాగర్‌రెడ్డి, డాక్టర్ సిపాయి మానరెడ్డి, సురేష్‌రెడ్డి, లోకనాథరెడ్డి, వైఎస్ బాబు, జేసీఐ శంకర్, డాక్టర్ కరీం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

మలబార్ రికార్డు టర్నోవర్

తిరుపతి కల్చరల్: బంగారం, వజ్రాలు వంటి ఆభరణాల వ్యాపారంలో ప్రముఖ సంస్థల్లో ఒక్కటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ రూ.50 వేల కోట్లకు రికార్డు వార్షిక టర్నోవర్ సాధించినట్లు ఆ షోరూం హెడ్ రిజీష్ ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థను మరింత విస్తరించే భాగంలో రానున్న రోజుల్లో న్యూజిలాండ్, ఈజిప్ట్, బంగ్లాదేశ్‌తోపాటు ఐరోపాలలోని మరికొన్ని ప్రాంతాల్లో అదనంగా కొత్త షోరూంలను ప్రారంభించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. వచ్చే ఏడాది లోపు 100 కొత్త షోరూంలు ప్రాంభించాలని లక్ష్యంగా పెట్టుకుందని పేర్కొన్నారు. జార్ఖండ్, గోవా, అస్సాం, త్రిపుర, జమ్మూ అండ్ కాశ్మీర్ వంటి రాష్ట్రాలకు మలబార్ ఉనికిని విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోందని తెలిపారు. ఆర్థిక ఏడాదిలో రూ.51,218 కోట్ల వార్షిక రిటైల్ గ్లోబల్ టర్నోవర్‌తో ఒక మైలురాయిని చేరుకున్నట్లు తెలిపారు. సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా సేవా కార్యక్రమాల కోసం రూ.234 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

కులమతాలకు అతీతంగా అభివృద్ధి



ఆత్మీయ సదస్సుకు హాజరైన స్థానికులు



ఆత్మీయ సదస్సులో మాట్లాడుతున్న తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి

- పథకాలకు అర్హతే ప్రామాణికం
- పార్టీలను చూడకుండా సంక్షేమం
- ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయండి
- ఒక్క అవకాశం ఇవ్వండి
- తిరుపతి అభివృద్ధికి మరింత కృషి
- ఆత్మీయ సదస్సులో భూమన అభినయ్‌రెడ్డి



సదస్సులో స్థానికులతో భూమన అభినయ్‌రెడ్డి

తిరుపతి అర్బన్: రాష్ట్రంలో వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కులమతాలను చూడకుండా అందరికీ సంక్షేమ ఫలాలు అందించారని తిరుపతి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన తిరుపతి నగరంలోని డీపీఆర్ కల్యాణ మండపం ,కొర్లగుంట, జీవకోన, క్రైం పోలీస్ స్టేషన్ వద్ద వేర్వేరు ఆత్మీయ సదస్సుల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హతే ప్రామాణికంగా భావించి అందరికీ అందించామని వివరించారు. గతంలో టీడీపీ పాలనలో జన్మభూమి కమిటీల పేరుతో పక్షపాతంతో ప్రభుత్వ రాయితీలను ఇచ్చేవారని చెప్పారు. అయితే జగనన్న ప్రభుత్వంలో అలాంటి సంఘటనలకు తావులేకుండా పేదోడైతే చాలు ఏపార్టీ అయినా, ఏకులం అయినా, ఏ మతం అయినా ఆ కుటుంబానికి సంక్షేమ పథకాలు ఇచ్చామని తెలియజేశారు. ఈ అంశాన్ని తిరుపతి ప్రజలు గుర్తించాలని కోరారు. ఫ్యాన్ గుర్తుకు ఓటే వేసి తనకు అవకాశం ఇచ్చి, ఎమ్మెల్యేగా గెలిపిస్తే వందశాతం అందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. ప్రతి పేదోడికి అండగా ఉంటామని ఆయన వెల్లడించారు. ఈ ఐదేళ్ల కాలంలో ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టడానికి 20 మాస్టర్‌ప్లాన్ రోడ్లు ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. 2019 ఎన్నికల సమయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చామని తెలిపారు. పేదోడికి ఈ ప్రభుత్వం ఎంతో భరోసా ఇచ్చిందని పేర్కొన్నారు. తిరుపతి ప్రజలు ప్రశాంతంగా జీవించడానికి ఏయే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలనే అంశాలపై తనకు పూర్తి అవగాహన ఉందని వెల్లడించారు. ఐదేళ్లపాటు ఎమ్మెల్యేగా పనిచేసే అవకాశం తిరుపతి ప్రజలు కల్పిస్తే... ప్రతి కుటుంబానికి మంచి చేస్తామని... ఆధ్యాత్మిక నగరాన్ని మరింత అభివృద్ధి చేస్తామని ఆయన తెలియజేశారు. తాను స్థానికంగా అందరికీ నిత్యం అందుబాటులో ఉండే వ్యక్తిగా పేర్కొన్నారు. స్థానికేతరులకు ఇక్కడి సమస్యలపై అవగాహన లేదని తెలియజేశారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలు గుర్తు పెట్టుకుని తన విజయానికి అంతా సహకరించాలని ఆయన కోరారు. జిల్లా కేంద్రమైన తిరుపతి నగరాన్ని మెట్రోపాలిటన్ నగరాలతో సమానంగా అభివృద్ధి చేసి చూపుతానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక కృషి చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో టౌన్‌బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, టౌన్‌బ్యాంక్ వైస్ చైర్మన్ వాసు యాదవ్, కార్పొరేటర్లు పుల్లూరు అమరనాథ్‌రెడ్డి, పొన్నాల చంద్ర, 7, 9 డివిజన్లకు చెందిన పార్టీ అధ్యక్షులు చిమటా రమేష్, మహమ్మద్ ఖాసిం, పార్టీ నేతలు మహబూబ్‌బాషా, సురేంద్రరెడ్డి, ప్రసాద్, రాజేంద్ర, మహ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

ప్రచారంలో బాల్యం బలి



37వ డివిజన్‌లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచార కార్యక్రమంలో చిన్నారులు జెండాలు చేతబూని వీధివీధి తిరుగుతున్నారు. ప్రజల స్పందన కరువై కార్యకర్తలు ముఖం చాటేయడంతో బాలలతో ప్రచారం చేయిస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా చిన్నారులతో ప్రచారం చేయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ దృశ్యాలు ఆర్అండ్‌బీ కార్యాలయం వద్ద కెమెరాకు చిక్కాయి.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

నేడు మహతిలో అంబేడ్కర్ జయంతి

తిరుపతి కల్చరల్: టీటీడీ ఆధ్వర్యంలో మహతి కళాక్షేత్రంలో ఆదివారం ఉదయం 10.30 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 133వ జయంతి వేడుకలు నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు.

ఉప్పొంగిన అభిమానం



ముండ్లపూడిలో అభిమాన పూలవర్షంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ఆకాశం నుంచి జారుతున్నట్టు పూలవర్షం... తమకే సాధ్యం...అనేలా వందలాది బైక్‌లతో యువత భారీ బైక్ ర్యాలీ... గడప గడపలో అపూర్వ ఆదరణ వెరసి తుడా చైర్మన్, వైఎస్సార్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో అభిమానం ఉప్పొంగింది. శనివారం తిరుపతి రూరల్ మండలం ముండ్లపూడి, ఓటేరు పంచాయతీల్లో మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజలు అడుగడునా నీరాజనాలు పలికారు. ఇంటింటా వృద్ధులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి.. ప్రతి ఇంటికి వెళ్లి ఆత్మీయంగా అభివాదం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే సీఎం జగనన్నను ఆదరించాలని విన్నవించారు. అంతకుముందు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. భారీ క్రేన్ సాయంతో ముండ్లపూడి సర్పంచ్ సూరి ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా పూలజల్లు కురిపించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రచార కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు చిన్నారులు పోటీ పడ్డారు.

ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి...

ప్రజాసేవ కోసమే నాన్న బాటలో రాజకీయాల్లోకి వచ్చినట్లు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. తుది శ్వాస వరకు ప్రజాసేవను కొనసాగిస్తామన్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ప్రణాళిక బద్ధంగా ప్రగతికి శ్రీకారం చుట్టామన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో గడిచిన 58 నెలల కాలం సమర్థవంతమైన పాలన అందించిందన్నారు. కుల మతాలకు అతీతంగా, ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకే అందజేశామన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాటను తప్పడం ప్రతి పక్ష పార్టీ నాయకుడి సొంతమని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టి, మోసపూరిత హామీలను గుప్పిచ్చే కూటమి మాటలు నమ్మవద్దని హితవు పలికారు. వలంటీర్ వ్యవస్థ సేవలను అడ్డుకోవడాన్ని తప్పుబట్టారు.

శ్రీహరి మెడికల్ స్టోర్స్ ప్రారంభం



మెడికల్ స్టోర్స్‌ను ప్రారంభిస్తున్న డాక్టర్ గౌరినేని రమాదేవి

తిరుపతి కల్చరల్: కరకంబాడి రోడ్డులో మూడు అంతస్తులతో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీహరి మెడికల్ స్టోర్స్‌ను శనివారం అమర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గౌరినేని రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీహరి మెడికల్ స్టోర్స్ అధినేతలు వంశీ అబ్బూరి, శ్రావణ్‌కుమార్‌రెడ్డి, వెంకటేశ్వర్లు రెడ్డి మాట్లాడుతూ తమ వద్ద సర్జికల్ ఐటమ్స్, మెడిసిన్స్, బేబి కేర్ విభాగాలలో 20 శాతం డిస్కౌంట్ కల్పిస్తున్నట్లు తెలిపారు. అన్ని హాస్పిటల్స్‌లోని డాక్టర్లు సూచించిన మందులు అతి తక్కువ ధరలకు లభిస్తాయని తెలిపారు. వివరాలకు 79979 96185, 79979 96186 నెంబర్లలో సంప్రదించాలని వారు తెలియజేశారు. తిరుపతి అస్టర్ నారాయణాద్రి హాస్పిటల్ సీఓఓ డాక్టర్ శ్రీధర్‌ముని, డాక్టర్ సునంద్‌కుమార్ రెడ్డి, ఇందిర హాస్పిటల్ అధినేత డాక్టర్ ఎం.మమత, రిటైర్డ్ టీటీడీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ భీష్మయ్య నాయుడు, వాసు కార్డియాక్ కేర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వాసుదేవ శెట్టి, మెడిగో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ జి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కీర్తి మెడికల్ స్టోర్స్ అధినేతలు లోకిరెడ్డి, తిరుపతి రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా లిటిల్ ఏంజెల్స్ స్కూల్ వార్షికోత్సవం



విద్యార్థినుల నృత్య ప్రదర్శన

తిరుపతి కల్చరల్: మహతి కళాక్షేత్రంలో శనివారం లిటిల్ ఏంజెల్స్ హైస్కూల్ 43వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీపద్మావతి మహిళా వర్సిటీ మాజీ వీసీ డాక్టర్ డి.జమున, పాఠశాల అధినేత కె.రాజగోపాల్‌రెడ్డి, చైర్‌పర్సన్ ఎం.రమాదేవి, డైరెక్టర్ కేఆర్.శ్వేత హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ వీసీ డాక్టర్ డి.జమున మాట్లాడుతూ సృజనాత్మకతతో కూడిన విద్యనందిస్తూ పాఠశాలను సమర్థవంతంగా నిర్వహించడం సంతోషకరమన్నారు. పాఠశాల డైరెక్టర్ కేఆర్.శ్వేత మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలను చదవడం ఒక అలవాటుగా మార్చుకోవాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. నర్సరీ నుంచి టెన్త్ విద్యార్థుల వరకు పిల్లలంతా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల సహాయ కార్యదర్శి ఎం.శేఖర్‌రెడ్డి, డైరెక్టర్ సి.అరవింద్‌రెడ్డి, ప్రిన్సిపల్ వై.పద్మశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ భవనానికి భూమి పూజ



భూమి పూజలో గల్లా రామచంద్రనాయుడు

తిరుపతి సిటీ: అమరరాజా గ్రూప్‌కు చెందిన రాజన్న ఫౌండేషన్ సహకారంతో స్థానిక ఎన్‌సీసీ నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో ఎన్‌సీసీ క్యాడెట్‌ల నివాస భవనానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమరరాజా గ్రూప్ సంస్థల అధినేత గల్లా రామచంద్రనాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డైరెక్టరేట్ ఆఫ్ తెలంగాణా, ఏపీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ వీఎం రెడ్డి మాట్లాడుతూ 1963లో తిరుపతిలో ఎన్‌సీసీ గ్రూప్ ఏర్పాటు చేశామని, అప్పటి నుంచి ఎన్‌సీసీ క్యాడెట్లు సరైన వసతి సదుపాయాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారన్నారు. అమరరాజా గ్రూప్ సంస్థల సహకారంతో భవన నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. అతి త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ఎన్‌సీసీ క్యాడెట్లకు అందుబాటులోకి తెస్తా మని తెలిపారు. కల్నల్ యోగేష్, ఎన్‌సీసీ తిరుపతి గ్రూప్ ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

భాషే జాతికి ప్రాణం

- మన తెలుగును మనం కాపాడుకుందాం
- తెలుగు భాషా పరిరక్షకుడు సవెం రమేష్ పిలుపు



మాట్లాడుతున్న సన్నపురెడ్డి వెంకట రమేష్

తిరుపతి కల్చరల్ : భాషే జాతికి ప్రాణమని, అలాంటి మన తెలుగు భాషను కాపాడుకుని భావితరాలకు అందించాలని తెలుగు భాషా పరిరక్షకుడు, సవెం రమేష్ పిలుపు నిచ్చారు. తెలుగు భాషోద్యమ సమితి 20వ వార్షికోత్సవం వేడుకలను సమితి అధ్యక్షురాలు గంగవరం శ్రీదేవి అధ్యక్షతన శనివారం ఓ ప్రైవేటు హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు భాషా పరిరక్షకుడు సవెం.రమేష్ ముఖ్య అతిథిగా హాజరై సమితి వార్షికోత్సవాలను ప్రారంభించి, ప్రసంగించారు. మరో అతిథిగా విచ్చేసిన మలేషియా దేశంలోని తెలుగువారు వెలగ అప్పల నాయుడు మాట్లాడుతూ మలేషియాలో ఉన్న తెలుగు వారందరి పిల్లలకు తాము తెలుగు నేర్పిస్తున్నామన్నారు. తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు గంగవరం శ్రీదేవి, టెంకాలయ దామోదరం మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కర్తవ్యంగా సమితి 20 ఏళ్లుగా అనేక నిరసనలు, దీక్షలు, ధర్నాలు, ఉద్యమాలు చేసి, శ్రమించామన్నారు. తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపకుడు సాకం నాగరాజు పర్యవేక్షణలో నిర్వహించిన తెలుగు భాషోద్యమ సమితి సమావేశంలో తెలుగు భాషోద్యమ సమితి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపకుడు సాకం నాగరాజు, సభ్యులు తమటం రామచంద్రారెడ్డి, పేరూరు బాలసుబ్రమణ్యం, కసిరెడ్డి లలితమ్మ, కృష్ణవేణి, సుభద్ర, ఆకుల మల్లేశ్వరరావు, కలువగుంట రామమూర్తి, రమేష్, మునిసిద్ధారెడ్డితోపాటు సాహితీ సంస్థల ప్రతినిధులు గార్లపాటి దామోదర నాయుడు, మన్నవ గంగాధర ప్రసాద్, యువశ్రీ మురళి, కథారచయిత ఆర్‌సీ.రాజు, ప్రొఫెసర్ సుభాషిణి, ప్రొఫెసర్ యువశ్రీ, చిత్రకారిణి కరిణ్‌కుమారి పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

తెలుగు భాషోద్యమ సమితి నూతన గౌరవాధ్యక్షురాలిగా గంగవరం శ్రీదేవి, అధ్యక్షుడిగా డాక్టర్ తమటం రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆకుల మల్లేశ్వరరావు, ఆర్థిక కార్యదర్శిగా జె.రమేష్‌బాబు, ఉపాధ్యక్షురాలిగా డాక్టర్ వి.కృష్ణవేణి, కార్యదర్శిగా పేరూరు బాలసుబ్రమణ్యం, కార్యవర్గ సభ్యులుగా కసిరెడ్డి లలితమ్మ, సుభద్ర, టెంకాలయ దామోదరం ముంగర శశిధర్‌రాజు, డాక్టర్ నాదెండ్ల శ్రీమన్నారాయణ, డాక్టర్ మన్యం నరసింహులు, వాకా ప్రసాద్, మునిసిద్ధారెడ్డి, యువశ్రీ మురళిలు ఏకగ్రీవంగా ఎన్నియ్యారు.

సమర్థవంతంగా కోడ్ అమలు

తిరుపతి అర్బన్: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో సమర్థవంతంగా కోడ్ అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ శనివారం రాత్రి ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా ఇప్పటివరకు తొలగించబడ్డ అనధికార రాజకీయ ప్రకటనలు 30,861గా పేర్కొన్నారు. 7 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను తొలగించాం , ఒకరిపై కేసు నమోదు చేశాం, 9 మంది శాశ్వత ఉద్యోగుల్లో ఏడుగురిని సస్పెండ్ చేశాం. ఒకరిపై క్రమశిక్షణా చర్యలు తీసుకొనుటకు సిఫారసు చేశాం, మరో ఉద్యోగిపై కేసు నమోదు చేయించామని తెలిపారు. 23 మంది వలంటీర్లను తొలగించినట్టు వివరించారు. ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న నగదు రూ. 65.91 లక్షలుగా పేర్కొన్నారు. మద్యం 4393 లీటర్లు, విలువైన లోహాలు (బంగారం, వెండి, ఇతరములు) 881.41 గ్రాములు (విలువ సుమారు : 53.64 లక్షలు రూపాయలు), వస్తువులు 4,39,390 (విలువ సుమారు రూ.116.52 లక్షలు) ఇప్పటివరకు స్వాధీనం చేసుకున్న ఇతర వస్తువుల 225 (విలువ సుమారు 68.22 లక్షలు రూపాయలు) .మొత్తంగా రూ. 326.58 లక్షలు రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఎన్నికల కమిటీకి పంపిన కేసులు సంఖ్య 23 ,అందులో పరిష్కరించ బడిన కేసుల సంఖ్య 20, సి-విజిల్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు 583, ఇప్పటికి వరకు చర్యలు తీసుకున్న ఫిర్యాదులు సంఖ్య 445, ఎన్‌జీఎస్‌పీ ద్వారా వచ్చిన ఫిర్యాదులు 676,చర్యలు తీసుకున్నవి 659, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, ఆంధ్రప్రదేశ్ వారి ద్వారా వచ్చిన ఫిర్యాదుల 47, చర్యలు తీసుకున్నవి 46, వార్త పత్రికల్లో వచ్చిన కథనాలపై స్వీకరించినవి 245, చర్యలు చేపట్టింది 236గా ఆయన వివరించారు.

ప్రతిభ చాటిన గీతం విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో గీతం జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి ప్రతిభ చాటారు. ఈ ఫలితాల్లో జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 400 మార్కులకు పైగా 30మంది, బైపీసీలో 7మందికి, సీఈసీలో 450కిపైగా మార్కులు 15 మంది సాధించారు. సీనియర్ ఎంపీసీలో తమ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు ఆ కళాశాల అధినేత వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు.

ఎన్ఆర్ఐ విజయకేతనం

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి ప్రతిభ చాటినట్లు ఆ కళాశాల సీఈఓ జుపిటర్ ప్రసాద్ రావు తెలిపారు. ఈ ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సాయిశరత్ చంద్ర 989, బైపీసీలో ఆర్.యశ్వంత్ 988, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.నిఖిత 465, కె.లాస్యశ్రీ 464, కె.విమలశ్రీ 463, బైపీసీలో ఎం.పూజిత 435 మార్కులు సాధించినట్లు ఆయన పేర్కొన్నారు.

సత్తా చాటిన ఎస్వీజేసీ విద్యార్థులు

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో ఎస్వీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ సి.ప్రకాష్‌బాబు తెలిపారు. ఈ ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంఈసీ విభాగంలో బి.రాజశేఖర్ 978, బైపీసీ విభాగంలో ఓ.భరత్‌కుమార్ 965, ఎంపీసీలో ఎస్.పూజాలన్ 956, సీఈసీలో కె.ఆకాష్ 941, హెచ్ఈసీలో కె.వివేక్ 933, జూనియర్ ఇంటర్ ఎంఈసీలో ఎస్.శ్యామ్ 483, సీఈసీలో టి.జస్వంత్ 483, బైపీసీలో కె.వెంకటచరణ్ 423, ఎంపీసీలో బి.భీముడు 445, హెచ్ఈసీలో 471మార్కులు సాధించారు. వీరిని టీటీడీ ఈఓ ఏవీ ధర్మారెడ్డి, జేఈఓలు వి.వీరబ్రహ్మం, డీఈఓ డాక్టర్ ఎం.భాస్కర్‌రెడ్డి అభినందించారు.

ఎస్పీడబ్ల్యూజేసీ విద్యార్థుల ప్రతిభ

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో శ్రీపద్మావతి మహిళా జూనియర్ కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో కె.స్పందన 965, జి.మంజుల 961, బైపీసీ విభాగంలో ఎ.మంజీర సుధ 971, జె.మహిత 963, జి.యస్మిత సాయి 957, కె.రక్షిత 953, ఎంఈసీ విభాగంలో ఎన్.లావణ్య 963, పి.రేవతి 959, హెచ్ఈసీలో బి.వైశాలి 957, ఎ.ప్రవల్లిక 947, సీఈసీలో ఈ.అఖిల 946మార్కులు సాధించారు. అలాగే జూనియర్ ఇంటర్ ఎంపీసీలో పి.వంశిక 461, సి.లక్ష్మీనరసమ్మ 460, ఎ.కల్పన 456, బైపీసీలో పి.శిరీష 429, ఎస్.శిరీష 426, కె.మానస 424, ఎంఈసీలో ఈ.నందిని 486, ఆర్.చందు 484, సీఈసీలో పి.నాగసునీత 486, డి.రిజ్వాన 480, జి.మానస, బి.వెంకటమౌనిష 479మార్కులు సాధించారు. వీరిని టీటీడీ జేఈఓ గౌతమి, డీఈఓ డాక్టర్ భాస్కర్‌రెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ సి.భువనేశ్వరి అభినందించారు.

ఎమరాల్డ్స్ విద్యార్థికి బెస్ట్ స్పీకర్ అవార్డు



విద్యార్థిని అభినందిస్తున్న ఎమరాల్డ్స్ కళాశాల యాజమాన్యం

తిరుపతి సిటీ: కేరళ రాష్ట్రం కొచ్చిలో జరిగిన మరియా ఫిలిప్ ఫ్యూచర్ లీడర్స్ డిబేట్ పోటీలలో తిరుపతి ఎమరాల్డ్స్ డిగ్రీ కళాశాలలో ఫైనల్ బీబీఏ చదువుతున్న కె.విజయ్‌కుమార్ అత్యుత్తమ ప్రతిభ కనబరచి బెస్ట్ స్పీకర్ అవార్డును సొంతం చేసుకున్నట్లు విద్యాసంస్థ సంచాలకులు తెలిపారు. అవార్డుతో పాటు రూ.25 వేల నగదు బహుమతిని విద్యార్థికి నిర్వాహకులు అందించినట్లు తెలిపారు. ఎమరాల్డ్స్ కళాశాల సంచాలకులు మునిరత్నం, డాక్టర్ గిరిధర్, విశ్వనాథ్ పాల్గొని విద్యార్థి విజయ్ కుమార్‌ను అభినందించారు. ప్రిన్సిపల్ జాఫర్ వల్లీ, భానుకిరణ్, గ్రేస్‌వినీల, సుధాకర్, వసుంధర, అమ్మాజీ పాల్గొన్నారు.

ఎంఈసీలో టాప్ మాస్టర్‌మైండ్స్



విద్యార్థులను అభినందిస్తున్న మాస్టర్‌మైండ్స్ అధ్యాపకులు

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఎంఈసీ ఫలితాల్లో తిరుపతిలోని మాస్టర్‌మైండ్స్ విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించినట్లు ఆ కళాశాల అడ్మిన్, అకడమిక్ ప్రిన్సిపాళ్లు ఎస్.ఆంజనేయులు, కేవీ రామారావు తెలిపారు. జూనియర్ ఇంటర్‌లో ఎ.కె.యశ్వంత్‌చరణ్, ఆర్.మోక్షజ్ఞరెడ్డి 490, బి.చరణ్‌సంతోష్ 488, వి.లోహిత, బి.సాత్విక్‌రెడ్డి 484, ఎం.బాలాజీ 480, బి.వేదవ్యాస్ 477, సీనియర్ ఇంటర్‌లో బి.జగదీష్ 971, సీహెచ్ నిఖిల్ 967, జి.రమ్య 959, కె.దీపిక, కె.అశ్విత 958, పి.ఉదయ్‌కిరణ్ 954 మార్కులు సాధించినట్లు తెలిపారు. అనంతరం విద్యార్థులను అభినందించారు.

శశి విద్యార్థుల హవా



విద్యార్థులను అభినందిస్తున్న సీఈఓ తదితరులు

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శశి జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ ఫలితాల్లో సీనియర్ ఇంటర్ ఎంపీసీలో టీఎస్ఎన్.వి.రవితేజ, జి.కేశవచౌదరి 985, ఎస్.లక్ష్మీప్రసాద్ 983, జి.యశ్వంత్‌కుమార్ 982, ఎస్.అభిషేక్ 978, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో కే.కోమల్ 463, ఎం.మిథున్ 462, ఎన్ఆర్.జితేంద్రరెడ్డి 460, బైపీసీలో బి.అయేషా 432, డి.అబ్దుల్ వాజిద్ 429 మార్కులు సాధించినట్లు ఆ కళాశాల సీఈఓ ఎన్వీజి ప్రసాద్ తెలిపారు.

ఎస్‌డీహెచ్ఆర్ విజయభేరి



విద్యార్థులను అభినందిస్తున్న చక్రవర్తిరెడ్డి

తిరుపతి ఎడ్యుకేషన్: ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ఎస్‌డీహెచ్ఆర్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ ఫలితాల్లో సీనియర్ ఇంటర్‌లో 900 మార్కులకు పైగా 30 మంది విద్యార్థులు, జూనియర్ ఇంటర్‌లో 400కు పైగా మార్కులను 50 మంది విద్యార్థులు సాధించినట్లు ఆ కళాశాల అధినేత డీవీఎస్ చక్రవర్తి రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన విద్యార్థులను అభినందించారు.

మోహిత్ గెలుపు సునాయాసం

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు సునాయాసమని మాజీ ఎమ్మెల్సీ యండపల్లె శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం చిన్నగొట్టిగల్లులో మేధావి వర్గంతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావులు అందరూ రాష్ట్ర భవిష్యత్తును, ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే మంచి జరుగుతుందని ఆలోచిస్తున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకుంటున్నారన్నారు. కష్ట కాలంలో అందించిన సేవలను దృష్టిలో పెట్టుకున్న ప్రజలు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి మేధావి, విద్యార్థి, యువత ఆలోచనల్లో సీఎంగా జగన్ ఉండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకుడు రఘునాథరెడ్డి, వాసుదేవరెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

మోహిత్ గెలుపు సునాయాసం

భాకరాపేట: చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి గెలుపు సునాయాసమని మాజీ ఎమ్మెల్సీ యండపల్లె శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం చిన్నగొట్టిగల్లులో మేధావి వర్గంతో చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేధావులు అందరూ రాష్ట్ర భవిష్యత్తును, ప్రజల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉంటేనే మంచి జరుగుతుందని ఆలోచిస్తున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గం ప్రజలు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చేపట్టిన అభివృద్ధి, సేవా కార్యక్రమాలను గుర్తు చేసుకుంటున్నారన్నారు. కష్ట కాలంలో అందించిన సేవలను దృష్టిలో పెట్టుకున్న ప్రజలు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ప్రతి మేధావి, విద్యార్థి, యువత ఆలోచనల్లో సీఎంగా జగన్ ఉండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. ఈ సమావేశంలో ప్రైవేటు పాఠశాలల సంఘం నాయకుడు రఘునాథరెడ్డి, వాసుదేవరెడ్డి, మాజీ సర్పంచ్ భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీశనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు



గోమాతను పూజిస్తున్న భక్తులు

రామచంద్రాపురం: మండలంలోని రాయలచెరువుపేట సమీపంలోని చాయాపురంలో వెలసిన శ్రీశనీశ్వరాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీశనీశ్వరస్వామికి తైలాభిషేకం, సుగంధ ద్రవ్యాలు, పంచామృతంతో అభిషేకాలు, శనిదోష నివారణ పూజలు, నవగ్రహ దోష నివారణ పూజలు చేశారు. భక్తులు గోమాతను భక్తిశ్రద్ధలతో పూజించారు. పూజలో పాల్గొన్న భక్తులకు ఆలయ ధర్మకర్త ఉంగరాల సుబ్రహ్మణ్యశర్మ తీర్థప్రసాదాలు అందజేశారు.

నిర్భయంగా ఓటు వేయండి



కేంద్ర సాయుధ బలగాలతో కవాతు

చంద్రగిరి: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలంతా నిర్భయంగా ఓటు వేసేందుకు వారి వెంట తామంతా సిద్ధంగా ఉన్నట్లు చంద్రగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రామయ్య అన్నారు. ఎన్నికల దృష్ట్యా ఓటర్లను చైతన్యవంతం చేయడానికి ఆయన శనివారం మండల పరిధిలోని ఐతేపల్లి, అగరాల, కొటాల, రామిరెడ్డిపల్లి, పుల్లయ్యగారిపల్లి గ్రామ పరిధిలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల పరిధిలో సాయుధ బలగాలతో కవాతు చేపట్టారు. ఓటర్లకు ఎటువంటి భయాందోళనలు అవసరం లేదని, ఎటువంటి తాయిలాలకు లొంగకుండా ఓటును నిర్భయంగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి ఎస్ఐ అనిత, పోలీస్ స్టేషన్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నాయి.

సిపాయి గోవిందరెడ్డి విగ్రహావిష్కరణ



గోవిందరెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఏసీబీ కోర్టు జడ్జి సత్యవాణి, ఎమ్మెల్సీ సిపాయి

తిరుపతి కల్చరల్: రష్ హాస్పిటల్లో శనివారం డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం తండ్రి రష్ హాస్పిటల్ ఫౌండర్ సిపాయి గోవిందరెడ్డి విగ్రహాన్ని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి సత్యవాణి చేతుల మీదుగా ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిదండ్రులను బాగా చూసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిపాయి కీర్తి సాగర్‌రెడ్డి, డాక్టర్ సిపాయి మౌనరెడ్డి, సురేష్‌రెడ్డి, లోకనాథరెడ్డి, వైఎస్ బాబు, జేసీఐ శంకర్, డాక్టర్ కరీం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో బాల్యం బలి



37వ డివిజన్‌లో జనసేన అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు ప్రచార కార్యక్రమంలో చిన్నారులు జెండాలు చేతబూని వీధివీధి తిరుగుతున్నారు. ప్రజల స్పందన కరువై కార్యకర్తలు ముఖం చాటేయడంతో బాలలతో ప్రచారం చేయిస్తున్నారనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఎన్నికల కోడ్ అమలులో ఉండగా చిన్నారులతో ప్రచారం చేయించడం ఎన్నికల నిబంధనలకు విరుద్ధం అంటూ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ దృశ్యాలు ఆర్‌అండ్‌బీ కార్యాలయం వద్ద కెమెరాకు చిక్కాయి.

- సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి

ఉప్పొంగిన అభిమానం



ముండ్లపూడిలో అభిమానుల పూలవర్షంలో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



బైక్ ర్యాలీ చేస్తూ....



తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డికి క్రేన్ ద్వారా భారీ గజమాలను వేస్తున్న సర్పంచ్ సూరి

- ఉప్పొంగిన అభిమానం...!
- అభిమాన పూలవర్షంతో యువత అపూర్వ స్వాగతం
- దుమ్ము రేపిన భారీ బైక్ ర్యాలీ
- ప్రజా సేవ కోసమే రాజకీయాల్లోకి... ప్రణాళికబద్ధంగా చంద్రగిరి ప్రగతి
- వలంటీర్ వ్యవస్థపై విమర్శలు అర్థరహితం .. ఓటు హక్కుతో ప్రజలే బుద్ధి చెబుతారు
- ముండ్లపూడి, ఓటేరు ఎన్నికల ప్రచారంలో తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ఆకాశం నుంచి జారుతున్నట్టు పూలవర్షం... తమకే సాధ్యం...అనేలా వందలాది బైక్‌లతో యువత భారీ బైక్ ర్యాలీ... గడప గడపలో అపూర్వ ఆదరణ వెరసి తుడా చైర్మన్, వైఎస్ఆర్ సీపీ చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో అభిమానం ఉప్పొంగింది. శనివారం తిరుపతి రూరల్ మండలం ముండ్లపూడి, ఓటేరు పంచాయతీల్లో మోహిత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ప్రజలు అడుగడునా నీరాజనాలు పలికారు. ఇంటింటా వృద్ధులను, మహిళలను, చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి.. ప్రతి ఇంటికి వెళ్లి ఆత్మీయంగా అభివాదం చేశారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలంటూ అభ్యర్థించారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే సీఎం జగనన్నను ఆదరించాలని విన్నవించారు. అంతకుముందు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. భారీ క్రేన్ సాయంతో ముండ్లపూడి సర్పంచ్ సూరి ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా స్వాగతం పలికారు. అడుగడుగునా పూలజల్లు కురిపించారు. చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి ప్రచార కార్యక్రమంలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఆయనతో సెల్ఫీలు దిగేందుకు చిన్నారులు పోటీ పడ్డారు.

ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి...

ప్రజాసేవ కోసమే నాన్న బాటలో రాజకీయాల్లోకి వచ్చినట్లు తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి తెలిపారు. తుది శ్వాస వరకు ప్రజాసేవను కొనసాగిస్తామన్నారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలో ప్రణాళిక బద్ధంగా ప్రగతికి శ్రీకారం చుట్టామన్నారు. వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో గడిచిన 58 నెలల కాలం సమర్థవంతమైన పాలన అందించిందన్నారు. కుల మతాలకు అతీతంగా, ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకే అందజేశామన్నారు. గత ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఇచ్చిన మాటను తప్పడం ప్రతి పక్ష పార్టీ నాయకుడి సొంతమని విమర్శించారు. ప్రజలను మభ్యపెట్టి, మోసపూరిత హామీలను గుప్పిచ్చే కూటమి మాటలు నమ్మవద్దని హితవు పలికారు. ప్రజా సేవకు అంకితమైన వలంటీర్ వ్యవస్థపై ప్రతిపక్షనేత విమర్శలు చేయడం అర్థరహితమన్నారు. వలంటీర్ వ్యవస్థ సేవలను అడ్డుకోవడాన్ని తప్పుబట్టారు. 2024 ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కుతో తగిన బుద్ధి చెబుతారన్నారు. చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిని రెండు పర్యాయాలు ఆదరించి ఆశీర్వదించారు.. మీ రుణం ఎప్పటికీ తీర్చుకోలేనిదన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజా సేవకు తాను కూడా పునరంకితమవుతానని స్పష్టం చేశారు. నిత్యం ప్రజల్లో ఉండే తనను, బిడ్డలా ఆశీర్వదించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి తమ సంపాదనలో 80 శాతం వారికే ఖర్చు చేయడంలోనే మాకు ఆనందమని తెలియజేశారు. ప్రతి పండుగలకు ప్రజలకు కానుకలు అందజేశాం, పెళ్లి కానుకలు అందజేశామన్నారు. అంతే కాకుండా యువతకు జాబ్ మేళాలు, క్రికెట్ టోర్నమెంట్‌లు నిర్వహించామన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచామన్నారు. ప్రజలకు ఏనాడూ కనిపించని ప్రతిపక్ష అభ్యర్థి ఎన్నికలు సమీపించగానే ఓట్లు కోసం వచ్చాడని, స్థానికుడు కాదు.. ఎన్నికలు అయిపోగానే మళ్లీ వెళ్లిపోతాడని తెలిపారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండే తనను ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రూరల్ ఎంపీపీ వేముల యశోద, సర్పంచ్ సూరి, ఉప సర్పంచ్ కుప్పిరెడ్డి, ఎంపీటీసీ వాసు రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ హేమాద్రి రెడ్డి, పంచాయతీ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, ఓటేరు సర్పంచ్ లక్ష్మి, రాజా, ఉపసర్పంచ్ చంద్రమౌళి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



పాదయాత్రగా గడప గడపకు వెళ్తూ....



ఎన్నికల ప్రచారంలో ప్రసంగిస్తున్న తుడా చైర్మన్ మోహిత్‌రెడ్డి, పక్కన ఎంపీపీ యశోద

వైఎస్ఆర్ సీపీ ఉన్నత విలువలతో పరిపాలించింది



మీ ఇంటికి మీ మోహిత్ కార్యక్రమంలో పాల్గొన్న చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి

పాకాల: ఎన్నికల అనంతరం వివక్షత చూపకుండా పరిపాలనను అందించిన ఏకైక ప్రభుత్వం మన జగనన్న ప్రభుత్వమని తుడా చైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి ధ్యానేష్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఐరంగారిపల్లి పంచాయతీలోని ఐరంగారిపల్లి, శ్రీనివాసపురం, శ్రీనివాసనగర్, ముద్దలపల్లి, పాలినేనివారిపల్లి గ్రామాల్లో మీ ఇంటికి మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక నాయకుల పూలమాలలు వేసి, శాలువాలు కప్పి ఘనంగా స్వాగతం పలికారు. ప్రతీ ఇంటిలో ప్రభుత్వం ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. అలాగే తమ గ్రామంలో జరిగిన అభివృద్ధిని వివరించి, తమ పంచాయతీలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, వాటి వల్ల లబ్ధి పొందిన ప్రజల వివరాలను తెలిపారు. అర్హులైన ప్రతీ ఒక్కరికి పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని, సచివాలయ, వలంటరీ వ్యవస్థ ద్వారా ప్రభుత్వం మన ఇంటికే సేవలు అందించే విధంగా పరిపాలన అందించారని పేర్కొన్నారు. చంద్రగిరి నియోజవర్గంలో ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిలు అనేక అభివృద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహించారని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలబడుతున్నారని పేర్కొన్నారు. మరింత అభివృద్ధి చేసేందుకు అన్నయ్యకు అవకాశం ఇవ్వాలని, మోహిత్‌రెడ్డిని ఆదరించి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ కన్వీనర్ నంగా నరేష్‌రెడ్డి, ఎంపీపీ లోకనాథం, పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ శివకుమార్, సర్పంచ్ వసంత, ఎంపీటీసీ కస్తూరి, డివిజన్ అధ్యక్షుడు నంగా కపిలీశ్వర్‌రెడ్డి, గుండ్లూరి సురేష్, నాయకులు నందగోపాల్, మోహన్, నాగరాజ, భరత్, రమేష్, రాయలసీమ మోహన్, సద్దాం, అబ్దుల్లా, మాలిక్, పుని, రఫీ, రబ్బాని, అంజాద్, అల్తాఫ్, బాబా, హరీష్, వంశీ, విష్ణు, యశ్వంత్‌రెడ్డి, రుకేష్‌రెడ్డి పాల్గొన్నారు.

భాషే జాతికి ప్రాణం



మాట్లాడుతున్న సన్నపురెడ్డి వెంకట రమేష్

తిరుపతి కల్చరల్ : భాషే జాతికి ప్రాణమని, అలాంటి మన తెలుగు భాషను కాపాడుకుని భావితరాలకు అందించాలని తెలుగు భాషా పరిరక్షకుడు, సవెం రమేష్ పిలుపు నిచ్చారు. తెలుగు భాషోద్యమ సమితి 20వ వార్షికోత్సవం వేడుకలను సమితి అధ్యక్షురాలు గంగవరం శ్రీదేవి అధ్యక్షతన శనివారం ఓ ప్రైవేటు హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు భాషా పరిరక్షకుడు సవెం.రమేష్ ముఖ్య అతిథిగా హాజరై సమితి వార్షికోత్సవాలను ప్రారంభించి, ప్రసంగించారు. మరో అతిథిగా విచ్చేసిన మలేషియా దేశంలోని తెలుగువారు వెలగ అప్పలనాయుడు మాట్లాడుతూ మలేషియాలో ఉన్న తెలుగు వారందరి పిల్లలకు తాము తెలుగు నేర్పిస్తున్నామన్నారు. తెలుగు భాషోద్యమ సమితి అధ్యక్ష, కార్యదర్శులు గంగవరం శ్రీదేవి, టింకాలయ దామోదరం మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కర్తవ్యంగా సమితి 20 ఏళ్లుగా అనేక నిరసనలు, దీక్షలు, ధర్నాలు, ఉద్యమాలు చేసి, శ్రమించామన్నారు.

ఎన్‌సీసీ భవనానికి భూమి పూజ



భూమి పూజలో గల్లా రామచంద్రనాయుడు

తిరుపతి సిటీ: అమరరాజా గ్రూప్‌కు చెందిన రాజన్న ఫౌండేషన్ సహకారంతో స్థానిక ఎన్‌సీసీ నగర్‌లో రూ.30 లక్షల వ్యయంతో ఎన్‌సీసీ క్యాడెట్‌ల నివాస భవనానికి శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమరరాజా గ్రూప్ సంస్థల అధినేత గల్లా రామచంద్రనాయుడు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గౌరవ అతిథిగా విచ్చేసిన డైరెక్టరేట్ ఆఫ్ తెలంగాణా, ఏపీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఎయిర్ కమాండర్ వీఎం రెడ్డి మాట్లాడుతూ 1963లో తిరుపతిలో ఎన్‌సీసీ గ్రూప్ ఏర్పాటు చేశామని, అప్పటి నుంచి ఎన్‌సీసీ క్యాడెట్లు సరైన వసతి సదుపాయాలు లేక చాలా ఇబ్బంది పడు తున్నారన్నారు. అమరరాజా గ్రూప్ సంస్థల సహకారంతో భవన నిర్మాణం చేపడుతున్నా మని తెలిపారు. అతి త్వరగా భవన నిర్మాణాన్ని పూర్తి చేసి ఎన్‌సీసీ క్యాడెట్లకు అందుబాటులోకి తెస్తా మని తెలిపారు. కల్నల్ యోగేష్, ఎన్‌సీసీ తిరుపతి గ్రూప్ ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్‌లో తాగునీటి కోసం ప్రత్యేక చర్యలు

తిరుపతి (అలిపిరి): తిరుపతి రైల్వే స్టేషన్‌లో వేసవి తీవ్రత దృష్ట్యా ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పూర్తి స్థాయిలో తాగునీటి సౌకర్యాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తిరుపతి రైల్వే స్టేషన్ డైరెక్టర్ సత్యనారాయణ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే నెట్‌వర్క్‌లోని అన్ని స్టేషన్లలో ప్రయాణికులకు తాగునీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిబంధనలకు అనుగుణంగా ప్రయాణికులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించడానికి జోనల్, డివిజనల్ స్థాయిలలో పరిస్థితిని పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.

అభివృద్ధికి ఆదర్శంగా చంద్రగిరి



బ్రాహ్మణపట్టులో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డికి స్వాగతం పలుకుతున్న నాయకులు

- మోహిత్ అన్నను ఆదరించండి.. అభివృద్ధిని కొనసాగిస్తాం
- బ్రాహ్మణపట్టులో చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ఇంటింటా ప్రచారం



ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని మహిళను అభ్యర్థిస్తున్న హర్షిత్‌రెడ్డి

తిరుపతి రూరల్: ×చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పల్లెను అభివృద్ధి చేశాం... రూ.978 కోట్లు ఖర్చు చేసి గ్రామీణ ప్రాంతాల రూపు రేఖలు మార్చాం... ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి చంద్రగిరిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశానికి ఆదర్శంగా నిలిపారు. వచ్చే ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా మోహిత్ అన్నయ్యను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపుతాం¤ అని చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి అన్నారు. తిరుపతి రూరల్ మండలం బ్రాహ్మణపట్టు గ్రామంలో శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఓటర్లతో ఆత్మీయంగా మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో చంద్రగిరి నియోజకవర్గంలో కోట్లాది రూపాయలు వెచ్చించి ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేశామన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అన్ని వర్గాల వారిని ఆదరించి ఆదుకుంటే.... చెవిరెడ్డి ప్రతి కుటుంబాన్ని తన సొంత కుటుంబ సభ్యులుగా భావించి ఎలాంటి ఆపద వచ్చిన... పండగొచ్చిన... కష్టమొచ్చిన ఆదుకున్నారన్నారు. ప్రతి పంచాయతీలో సచివాలయ భవనాలు, రైతు భరోసా భవనాలు, హెల్త్ క్లినిక్‌లు, ధ్యాన మందిరాలు, సమావేశ మందిరాలు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు అండర్ డ్రైనేజీ పనులు, తారురోడ్లు, గ్రావెల్ రోడ్డు పనులు పూర్తి చేశామన్నారు. నాడు నేడు పథకం కింద 70 శాతం ప్రభుత్వ పాఠశాలలను అత్యంత సుందరంగా తీర్చిదిద్దామన్నారు. కరోనా సమయంలో పత్తా లేకుండా పారిపోయి... వరదల సమయంలో ముఖం చాటేసి ఎన్నికల్లో మాపై విమర్శలు చేస్తూ మోసం చేయడానికి వచ్చిన ప్రత్యర్థిపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఏ గ్రామానికి వెళ్లి చూసినా చెవిరెడ్డి మార్కు అభివృద్ధి కనబడుతుందని... ప్రతి ఒక్క కుటుంబాన్ని ఆదరించిన చెవిరెడ్డి బిడ్డను ప్రతి ఒక్కరు ఆదరించాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, డివిజన్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయండి



చంద్రగిరి పట్టణంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే సతీమణి చెవిరెడ్డి లక్ష్మి



చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించాలంటూ వృద్ధురాలిని అభ్యర్థిస్తున్న లక్ష్మి

- మోహిత్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి
- జగనన్న అండతో అందరికీ మంచి చేసేందుకు వచ్చాడు
- మీతోనే మీ మోహిత్ కార్యక్రమంలో చెవిరెడ్డి లక్ష్మి

చంద్రగిరి: 'నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ మంచి చేసిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి బిడ్డగానే కాదు.. మీలో ఒకడిగా మీ అందరికీ తెలిసిన వ్యక్తిగా మోహిత్‌రెడ్డి ప్రజా సేవకై ఎన్నికల బరిలో నిలిచాడు.. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఒక్క అవకాశం ఇవ్వండి.. తండ్రికి తగ్గ తనయుడిగా జగనన్న అండతో అందరికీ మంచి చేసి శభాష్ అనిపించుకుంటాడు' అంటూ చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. శనివారం చంద్రగిరి పట్టణంలోని గాండ్లవీధి, మసీదు వీది, బ్రాహ్మణ వీధిలలో మీతోనే.. మీ మోహిత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చెవిరెడ్డి లక్ష్మికి ఘన స్వాగతం లభించింది. ప్రజలకు మంచి చేయడం మాత్రమే తెలిసిన మోహిత్‌రెడ్డిని ఆదరించాలన్నారు. గత ఐదేళ్లుగా గ్రామంలో చేసిన అభివృద్ధి, సంక్షేమం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకుని సంక్షేమ సారథి జగనన్నకు మరోసారి అధికారం ఇవ్వాలన్నారు. పేదరికం లేని సమాజాన్ని నిర్మించగల సత్తా జగనన్నకు మాత్రమే ఉందని వెల్లడించారు. 25 ఏళ్ల వయస్సు కలిగిన మోహిత్‌రెడ్డికి జగనన్న ఎమ్మెల్యేగా అవకాశం కల్పించి, ఆశీర్వదించాలని కోరారు. ఎవ్వరికి ఏ అవసరం వచ్చినా అందరి కంటే ముందుగా వచ్చి ఆదుకునే మనస్తత్వం కలిగిన వ్యక్తి మోహిత్‌రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. మే 13న జరిగే పోలింగ్‌లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హేమేంద్ర కుమార్‌రెడ్డితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తిరుచ్చిపై కల్యాణ వెంకన్న



బంగారు తిరుచ్చిపై భక్తులను అనుగ్రహిస్తున్న స్వామి, అమ్మవార్లు

చంద్రగిరి: శ్రీనివాసమంగాపురంలోని శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామివారు శనివారం సాయంత్రం బంగారు తిరుచ్చిపై భక్తులకు దర్శనమిచ్చారు. వారపు ఉత్సవాల్లో భాగంగా ఉదయం స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి నిత్య కైంకర్యాలను నిర్వహించారు. అనంతరం స్వామివారికి అభిషేక సేవను నిర్వహించి వజ్రవైఢూర్యాలు, మరకత మాణిక్యాలతో శోభాయమానంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. తదుపరి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను కల్యాణ మండపానికి వేంచేపు చేసి వైఖానస ఆగమోక్తంగా కల్యాణోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఆలయ ఆవరణలో విద్యుత్ కాంతుల నడుమ స్వామి, అమ్మవార్లకు ఊంజల్ సేవను చేపట్టారు. సర్వాలంకర శోభితుడైన శ్రీనివాసుడు, అమ్మవార్లతో కలసి బంగారు తిరుచ్చి వాహనంపై ఆశీనులై నాలుగు మాడవీధుల్లో ఊరేగుతూ భక్తులను కటాక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మీ, ఏఈఓ గోపినాథ్, సూపరింటెండెంట్ చెంగల్రాయులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్, అర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.